# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 05 ఏప్రిల్ 2023


## అంగన్వాడీ కేంద్రాలు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు పని చేయాలి : - ఐసిడిఎస్ పీడి ఎం. ధనలక్ష్మీ

రాయచోటి ఏప్రిల్ 04ప్రభాతవార్త:



జిల్లాలోని అంగన్వాడీ సెంటర్లు ఉదయం 8 గం టల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే నిర్వహించడం జరుగుతుందని స్త్రీ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. ధనలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని అంగన్వాడీ సెటర్లు ఈనెల 4వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే నిర్వహించవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయడమైందన్నారు. మే 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు అంగన్వాడీ కార్యకర్తలకు, మే 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు అంగన్వాడీ సహాయకురాళ్లకు సెలవులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఆటో-కారు ఢీ ...తల్లీబిడ్డ మృతి

సుండుపల్లి, ఏప్రిల్ 04ప్రభాతవార్త:



సుండుపల్లి మండలంలోని రాచం వాండ్లపల్లె అనుంపల్లి మద్యమార్గంలోని అడవిలో ఆటో-కారు ఢీకొన్నాయి. సుండుపల్లి బాగంపల్లికి చెందిన షరీఫ్ భార్య ఫరీదా రెండు నెలల బాబు ఇద్దరు ఆటో ఆస్పత్రికి వెళ్లి వస్తుండగా అడవి మార్గంలో ఆటో-కారు ఢీకొన్నాయి. ఆటోలో ప్రయాణిస్తున్న తల్లిబిడ్డ అక్కడి కక్కడే మృతి చెందారు. ప్రమాద స్థలాన్ని ఎస్ఐ రామకృష్ణ పరిశీలించి మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# నేడు సీతారాముల కల్యాణం

### కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు - విద్యుత్ కాంతులతో మెరిసి పోతున్న కోదండరామాలయం

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు - కల్యాణ వేదిక వద్ద ఎర్పట్లు పూర్తి

### కల్యాణ వేదికను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



ఒంటిమిట్ట, ఎప్రిల్4, ప్రభాతవార్త:

ఒంటిమిట్ట కోదండరాముని కల్యాణనికి ఆదికారులు ఎర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం రాత్రి సీతారాముల కాల్యాణంను ఆత్యంత వైభవంగా నిర్వహించనున్నరు. ఆలయ పురవీదులు, కల్యాణ వేదిక చూస్తే వైకుంతమే ఒంటిమిట్టకు దిగి వచ్చిందా ఆని ఆనిపిస్తోంది. ఈ ఏడాది ఆలయాన్ని ఆన్నిరకాలుగా ఆలంకరించారు. ఆలయంలో వివిద రకాల పూలతో సుందరంగా ఆలంకరించారు. ఆలయ మాడ వీదులు కూడా ప్రత్యేకంగా ఆలంకరించారు. కల్యాణ వేదికను వివిద రకాల పూలతో, పలు రకాల పండ్లతో కూడా ఆలంకరించారు. కాల్యాణం సందర్బంగా పోలిసులు బారీ భద్రతను ఏర్పాటు చేశారు. కాల్యాణ సందర్బంగా ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి రానున్నారు. బుధవారం మద్యాహ్నం 3 గంటలకు ఆలయానికి విచ్చేస్తున్నరు. కల్యాణనికి సూమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని ఆదికారులు ఆంచానా. ఆందుకు తగినట్లు కల్యాన వేదిక వద్ద ఆన్ని ఏర్పటుచేశారు. భక్తులకు వివి ద రకాల గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ఒక్కో గ్యాలరీకి ఒక్కో ఆదికారిని ఇన్‌చార్జ్‌గా నియమించారు. కాల్యాణనికి విచ్చేసే భక్తులకు గ్యాలరీలోమొదలులోనే వారికి ముత్యాలు, పసుపు కుంకుమప్యాకెట్‌లు, ఆలాగే ఆన్న ప్రసాదం బ్యాగ్ ఆందిస్తారు. కల్యాణ వేదిక వద్ద భక్తులకుతాగునీరు. మజ్జిగ ప్యాకెట్‌లను కూడా పంఫిణ చేస్తారు.కల్యానం సందర్బంగా గ్యాలరీలోని భక్తులకు ఆన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆదికారులు తెలిపారు.కాల్యాణం ఆనంతరం భక్తులు బయటికి వెళ్ళేందుకు తగిన ఏర్పటు చేశారు. ఆందరూ ఒక్కసారిగా కాకుండా ఒక్కో గ్యాలరీ లోని భక్తులు బయటి పోయెలా ఏర్పటు చేస్తున్నరు. వేసవి కాలం కావడంతో గ్యాలరీల్లో కూలంల్‌ను ఏర్పటు చేశారు. కల్యాణానికిరాష్ట్ర గవర్నర్, రా ష్ట మంత్రులు రానున్నట్లు ఆదికారులు తెలిపారు.దీంతో ఒంటిమిట్టలో బారీగా పోలిసు బందోబస్తును ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం కల్యాణ వేదిక, రామాలయంను సియం బస చేయనున్న గెస్టుహౌస్‌ను జిల్లా కలెక్టర్ విజయరామరాజు,ఎస్పీ ఆన్బురాజన్‌లు పరిశీలించారు. ముఖ్యమంత్రి బుదవారం మద్యాహ్నం రామాలయానికి విచ్చేస్తునా న్నరు. ఆందుకు సంబందించిన ఏర్పట్లును ఆలయంలో ఆదికారులతో చర్చి ంచారు.ఈ సందర్బంగా ఆలయంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.





### గరుడ వాహనంపై సీతారామలక్ష్మణులు

#### ఆకట్టుకున్న కోలాటాలు

ఒంటిమిట్ట కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాలో ఐదవ రోజైనమంగళవారం రాత్రివిశేషమైన గరుడ వాహనంపై సీతారామలక్ష్మణులు భక్తులకు దర్శనం ఇచ్చారు. రాత్రి 7గంటలనుంచి భజన బృందాలు కోలాటాల నడుమ పురవీదులో వాహనసేవ జరిగింది.పురవీదుల్లో వాహన పేవ కోలాహలంగా జరిగింది.భక్తులు ఆడుగడుగునా కార్పురహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. గరుత్మంతుడు శ్రీమహావిష్ణువుకు నిత్య వాహనం, దాసుడుగా, సఖుడుగా వినసకర్రగా చాందినిగా, ఆసనంగా ఆవాసంగా వాహనంగా ద్వజంగా ఆనేక విదాల సేవలందిస్తున్న నిత్యసూరులలో ఆగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండరామస్వామిని వహించి కదిలేతీరు సందర్శినీయమైనది. 108 దివ్వ దేశాలలోనూ గరుడ సేవ విశిష్టమైనది. గ్రామెత్స వంలోదారిపోడువునా చిన్నారు, మహిళలు, వృద్దులు కోలాటాలు నిర్వహించారు. ఇవి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేస్‌బాబు, ప్రత్యేక ఆదికారులు విజయలక్ష్మి,ఏఈఓ గోపాల రావు,

## మెహని ఆలంకారంలో

# కోదండరాముని దర్శనం

ఒంటిమిట్ట, ఏప్రిల్4, ప్రభాతవార్త:



ఒంటిమిట్టలోని కోదండరామస్వామి బ్రహ్మోత్సల్లో బాగంగా ఐదవ రోజు మంగళవారం ఉదయ ం మెహనిఆలంకారంలో స్వామి వారు ఆలయ నాలు గు మాడ వీదుల్లో భక్తులకు ధర్శనం ఇచ్చారు. ఉద య ం 8 గంటలనుండి స్వామివారి ఊరేగింపు వైభ వంగా జరిగింది. భక్తజన బృందాలు కేరళ వాయి ద్యాలు, చక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తీసు ఒడగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు ఆడు గడుగునా కర్పూర హారతులు సమర్పించిస్వామి వారిని దర్శించుకున్నారు. మెహని ఆవతారం వృ త్తాంతం బాగవతంలో రమణీయంగా వర్ణింపబడింది.దేవతలు రాక్షసుల ఆమృతం కోసం క్షీరసాగరాన్ని మదిస్తారు.చివరికి వారు కోరుకున్న ఆమృతం లభిస్తుంది. దానిని పంచుకోవడంలో కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని నివారించి దేవతలకు ఆమృతాన్ని పంచడానికి శ్రీహరి మెహనీ రూపంతో సాక్షాత్కరిస్తాడు. కాక తప్పదని తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మెహిని రూపంలో రాముల వారు ప్రకటిస్తున్నరు. ఉదయ ం 7 గంటల నుండి12 గంటల వరకు ఆలయంలో స్న పన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు.ఇందులో పాలు, పేరుగు, తేనె, చందనంతో స్వామి ఆమ్మవార్లకు ఆభిషేకం చేశారు. సాయంత్రం 5గంటలనుండి 6 గంటలవరకు ఊంజల్‌సేవ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, ప్రత్యేక ఆదికారి విజయలక్ష్మి, ఏఈఓ గోపాలరావు, వెంకటేశ్వయ్య, సుబ్రమణ్యం, ధనుంజయ తదితరులు పాల్గోన్నారు.



## మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు

### 10 పరీక్షల అబ్జర్వర్ మార్తాల వెంకట కృష్ణారెడ్డి వెల్లడి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:



పదో తరగతి పరీక్షలను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అబ్జర్వర్ మార్తాల వెంకట కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం పది పరీక్షలకు సంబంధించిన అధికారులు, చీఫ్ సూప రింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లతో నిర్వహించిన వెబెక్స్ మీటింగ్‌లో ఎంఈవోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను నో మొబైల్ జోన్‌గా ప్రకటించడం జరిగిందని పరీక్ష విధులలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లతో సహా సిబ్బంది అంతా తమ మొబైల్ ఫోన్లను ఇంట్లోనే ఉంచి రావాలని తెలిపారు. పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ఏదైనా అక్రమాలు జరిగితే చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, కస్టోడియన్‌లు, సబంధిత ఇన్విజిలేటర్ల బాధ్యత వహించాల్సి ఉంటుం దన్నారు. నిబంధనలలో నిర్దేశించిన సమయం ప్రకారం ప్రశ్నా పత్రాలను పోలీసు స్టేషన్ నుంచి తీసుకొని భద్రతా సిబ్బందితో పాఠశాలకు చేరుకోవాలన్నారు. ప్రశ్నా పత్రాలను తెరిచేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష హాల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినా, ఆన్సర్ స్లిప్స్ దొరికినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఒక సారి పరీక్ష కేంద్రంలోకి వచ్చిన సిబ్బంది పరీక్ష ముగిసే వరకు ఎటువంటి పరిస్థితుల్లో బయటికి పోకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎగ్జామినేషన్ యాక్ట్ 25 అమలు చేస్తామని హెచ్చరించారు.

## నేడు ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

- వాహనదారులు పోలీసు శాఖకు సహకరించాలి
- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప నేరవిభాగం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

ఈనెల 5న ఒంటిమిట్టలో జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కడప నగరంలో ఒంటిమిట్ట రహదారి, రేణిగుంట రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. మళ్లింపు ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. భక్తుల వాహనాల మినహా ఎలాంటి ఇతర వాహనాలు అనుమతించరని ఎస్పీ పేర్కొన్నారు.

### వాహనాల దారి మళ్లింపు వివరాలు

కడప నుంచి తిరుపతి వైపు వెళ్లే వాహనాలు కడప నగరం ఆలంఖాన్‌పల్లె ఇర్కాన్ జంక్షన్ నుంచి ఊటుకూరు సర్కిల్, రాయచోటి మీదుగా తిరుపతి వెళ్లాలి. తిరుపతి నుంచి కడప వైపు వచ్చే భారీ వాహనాలు రవాణా వాహనాలు రేణిగుంట నుంచి దారి మళ్లింపు. వయా రాయచోటి మీదుగా కడపకు చేరుకోవాలి. రాజంపేట వైపు నుంచి వెళ్లే భారీ వాహనాలను రాయచోటి మీదుగా దారి మళ్లించామన్నారు. రాజంపేట నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలు సాలాబాద్ నుంచి ఇబ్రహీంపేట, మాధవరం మీదుగా దారి మళ్లింపు.

### 15 చోట్ల పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు

రాజంపేట వైపు నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలను సాలాబాద్ సమీపంలో 5 చోట్ల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల్లో క్రమపద్ధతిలో నిలపాలి. కల్యాణ వేదిక నుంచి కడప మార్గంలో 10 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## 50 పడకల ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

### వారం రోజులలో డయాలసిస్ సెంటర్ ప్రారంభం

### కాంట్రాక్టర్‌ను అభినందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంట్రాక్టర్ నాగమహేశ్వర్ రెడ్డి. 50 పడకల హాస్పిటల్‌ను ప్రారంభోత్సవం చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే.

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విద్య, వైద్యంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక రకాల వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే విధంగా ఎంతగానో కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. మంగళవారం పట్టణంలోని సీమాంక్ 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, సగర కార్పోరేషన్ ఛైర్మెన్ రమణమ్మ, ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డితో పాటు డిసిహెచ్‌ఎస్ వై.హిమాదేవి చేతుల మీదుగా హాస్పిటల్‌లోని పలు వైద్య సేవల నూతన గదులను ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులకు హాస్పిటల్ సూపరింటెండెంట్ డా॥ రాంప్రసాద్, ఏపిఎంఎస్ఐడిసి ఎస్ఈ కృష్ణా రెడ్డి, ఈఈ సురేంద్రనాథ్ రెడ్డి, డిఈ నరసింహా రెడ్డి, ఏఈ శ్రీనివాసులుతో పాటు పలువురు హాస్పిటల్ సిబ్బంది సాదరంగా ఆహ్వానం పలికి పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోనే కాకుండా నియోజకవర్గ స్థాయిలో ప్రజలందరికీ అనుకూలంగా సీమాంక్ హాస్పిటల్‌లో గతంలో 30 పడకలు ఉన్న హాస్పిటల్‌ను 50 పడకల హాస్పిటల్‌గా ప్రజలకు అవసరమైన అన్ని రకాల వసతులతో అనుభజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రైవేట్ హాస్పిటల్‌కు ధీటుగా వైద్య సేవలందిస్తున్నారని, ముఖ్యంగా ఆరోగ్యశ్రీ ద్వారా అనేక రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారని, ఆరోగ్యశ్రీలో లేనటువంటి ఇతర వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్యమే ముఖ్యమంత్రి ధ్యేయం అన్నారు. బద్వేలు ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకొని డయాలసిస్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, మరో వారం రోజులలో డయాలసిస్ సెంటర్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందన్నారు. సీమాంక్ హాస్పిటల్ నుండి మెయిన్ రోడ్‌కు రహదారిని కూడా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఏర్పాటు చేస్తామన్నారు. 50 పడకల హాస్పిటల్‌ను ఎంతో నాణ్యతగా కాంట్రాక్టర్ కుంచాల నాగ మహేశ్వర్ రెడ్డి, చంద్రహాస రెడ్డి తక్కువ సమయంలోనే చేపట్టి బిల్లులు సకాలంలో రాకపోయినా పనులను త్వరగా పూర్తి చేయడం పట్ల కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభినందించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయికృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు వంకెల పోలిరెడ్డి, సింగసాని శివయ్య, కన్వీనర్ యద్దారెడ్డి, బిజ్జం రమణ, దుద్దుకూరు సత్యనారా యణ, బంగారు శీనయ్య, అనిల్ కుమార్ రాజు, రిటైర్డ్ ఎం ప్లాయ్ వెంకటేశ్వర్లు, సీమాంక్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ నారాయణ, సరిటాల మౌలాలితో పాటు హాస్పిటల్ వైద్యాధికారులు డా॥ రామలక్ష్మి, డా॥ శ్రీకాంత్, డా॥ నిఖిల్, డా॥ అవినాష్, డా॥ ప్రశాంతి, డా॥ సుబ్బారెడ్డి, ల్యాబ్ టెక్నీ షియన్ స్వరూప్, సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ప్రతి ఇంటి గడప తొక్కనున్న

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

II లో


## అన్నమయ్య జిల్లాలో శాంతి భద్రతలు బేష్

### అందరి సహకారంతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న ఎస్పీ కార్యాలయం

### అన్నమయ్య జిల్లా మొదటి వార్షికోత్సవ సంబరాలు



రాయచోటి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో మొదటి సంవత్సరం పోలీసుల కృషి భేష్ అని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్పీ కార్యాలయం ప్రారంభించినప్పుడు గుట్టలు చెట్లు, గుంతలు చాలా అధ్వానంగా ఉండేటివి అని అందరి సహకారంతో కృషి పట్టుదలతో నేడు ఎస్పీ కార్యాలయం ప్రాంగణం సర్వాంగ సుందరంగా రూపుదిద్దు కుందని ఎస్పీ అన్నారు ప్రస్తుతం ఇండిపెండెన్స్ డే రిపబ్లిక్ డే పండుగలను జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ మొదటి సంవత్సర కాలంలో జిల్లాల శాంతి భద్రత కాపాడడంలో నేరాలు అదుపు చేయడంలో జిల్లా పోలీసులు ఎంతో కృషి చేశారని చోరీ కేసుల్లో 80% ప్రాపర్టీని రికవరీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మూడు లక్షలు వ్యయం చేసి వివిధ పరికరాలను రహదారులపై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో ప్రజలు ఎక్కువ శాతం జీవనోపాధి కొరకు గలుపు దేశాలకు వెళ్లడం జరుగుతున్నది. అక్కడికి వెళ్లిన తర్వాత వారు పడుతున్న ఇబ్బందులు గమనించి ఇమిగ్రేషన్ హెల్ప్ డెస్క్ ప్రారంభించడం ఫిర్యాదు చేసిన వారికి పరిష్కారం చూపే విధంగా చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రజలకు సహాయం గా మిస్డ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం ద్వారా ఇప్పటివరకు 49 లక్షలు విలువ చేసే 239 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్పీ తెలిపారు సైబర్ నేరగాళ్ల వలన జరుగు మోసాలను అరికట్టే దిశగా ఆధునిక పరికరాలతో సైబర్ సెల్ యూనిట్ ప్రారంభించారు. పెండింగ్లో ఉన్న కేసులు తగ్గించడంలో ఎన్నికల్లో ఎటువంటి అవాంఛను సగం జరగకుండా జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందగలిగామన్నారు. ఇకమీదట కూడా జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది సమిష్టిగా కృషి చేసి జిల్లాలో పోలీసులకు మంచి పేరు తీసుకుని రావాలని బాగా కృషి చేశారని ఇలాగే మనందరం కలి సి పనిచేసే జిల్లాలో నేరాల తగ్గింపు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## జగన్ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

### ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమంలలో ఆర్. రమేష్ కుమార్ రెడ్డి

రామాపురం, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :



జగన్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ చెరువు ముందరపల్లి. హసనపురం పంచాయతీ లోని కొండవాండ్లపల్లి హరిజనవాడ. గొల్లపల్లి. హరిజనవాడ. కట్ట కింద హరిజనవాడ. హసనపురం గ్రామాలలో మంగళవారం. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, అనే కార్యక్రమాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొదటిగా పప్పు రెడ్డి గారి పల్లెలో ఆయన తండ్రి మాజీ మంత్రి ఆర్ రాజగోపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అరాచక అవినీతిలను ప్రజలకు తెలియజేశారు. ప్రతి గ్రామంలోనూ ఆయనకు పూలమాలలు వేసి ప్రజలు మహిళలు కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వారి పార్టీ ఎమ్మెల్యేలకు ఈ ఎన్నికలు పట్టబద్రులు మన ఓటర్స్ కాదన్నారనీ మనకు వచ్చే ఓట్లు బటన్ నొక్కి పథకాలు అందుకున్న వారే మన ఓటర్స్ అన్నారని అన్నారు . రాష్ట్రం లో ఎక్కడ చూసినా అభివృద్ధి జరగలేదని సంక్షేమ పథకాల పేర్లతో వైసీపీ నాయకులు ప్రజలను మభ్యపెట్టి కోట్లు దోసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి. నరేంద్ర కుమార్ రెడ్డి. దివ్య కుమార్ రెడ్డి. రవి శంకర్ రెడ్డి. లక్ష్మి రెడ్డి రామకృష్ణ గౌడ్ నాగభూషణ్ రెడ్డి సహదేవరెడ్డి. రఘునాథ రెడ్డి. జయరామి రెడ్డి. గంగిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి. మణికంఠ రెడ్డి.కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.65కోట్లకు మహిళా వ్యాపారి ఐపి

**మదనపల్లెక్రైం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

ఓ మహిళా వ్యాపారి రూ.1.65కోట్లకు ఐపి దాఖలు చేసింది. పట్టణంలోని సుభాష్‌రోడ్డుకు చెందిన శ్రీదర్ భార్య చంద్రకళ(52) చీరల వ్యాపారం చేస్తోంది. ఈ వ్యాపార నిమిత్తం మదనపల్లె పట్టణంతో పాటు పలు ప్రాంతాలకు చెందిన 11మంది వద్ద రూ.1.65కోట్లు నగదు అప్పులు చేసింది. చీరల వ్యాపారంలో నష్టం రావడంతో చేసిన అప్పులు చెల్లించలేకపోయింది. తీసుకొన్న డబ్బు చెల్లించాలని అప్పులవారి వేదింపులు ఎక్కువ కావడంతో వారినుంచి రక్షణకోరుతూ మంగళవారం సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ఫిటిషన్ దాఖలు చేసింది.

## చేపల వేటకెళ్ళి మృత్యు ఒడిలోకి

### మృతదేహం కోసం గాలిస్తున్న ఫైరింజన్ అధికారులు

**నిమ్మనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నిమ్మనపల్లె సమీపంలోని కందూరురోడ్డుగల దామర ఒడ్డునందు చేపల కోసం వెళ్ళి ప్రమాద వశాత్తు నీటిలో మునిగిపోయిన సంఘటన మంగళవారం జరిగింది. భార్య, కుటుంబసభ్యుల కథనం మేరకు వివారలిలా వున్నాయి. హైస్కూల్ దళితవాడ నుంచి చేపలకు వెలుతున్నానని భార్యకు చెప్పి వెళ్ళిన గంటలోపే చెరువులో మునిగినట్లు తెలిసింది. విషయాన్ని తెలుసుకొన్న గ్రామస్థులు, తహశీల్దార్ మంజుల, పోలీసులు,ఫైరింజన్ సిబ్బంది రాత్రి వరకు గాలించినా శవాన్ని వెలికి తీయలేకపోయారు. కాగా ఆరుమట్లులోతులో శవం ఉన్నట్లు ఫైరింజన్ సిబ్బంది ప్రత్యేకంగా గుర్తించి తెలిపారు. గల్లంతైన వ్యక్తి సుధాకర్(40)కాగా ఇతని భార్య శశికళ, ముగ్గురు కుమారులు ఉన్నట్లు తెలిసింది. సుధాకర్ కూలిపనులు చేసి భార్య బిడ్డలను పోషించేవారన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ దినోత్సవం

**నిమ్మనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**



నిమ్మనపల్లె మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గర్భవతులు, రికార్డులు, బాలింతలు గృహసందర్శణ, ఎంసిపి కార్డు ప్రాముఖ్యత, ఫ్రైడే, డ్రైడే వంటి వాటిపై మెడికల్ అధికారి తనిఖీ చేశారు. కార్యక్రమంలో మెడికల్ అధికారి మల్లికా, పిహెచ్‌ఎన్ సరోజమ్మ, సూపర్‌వైజర్ దేవకుమారి, ఎంపిహెచ్‌ఈఓ రామచంద్ర, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉచిత విద్య

**కురబలకోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**



పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకోసం ధరఖాస్తులు తీసుకోవాలని ఎంపిపి దస్తగిరిసాబ్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ, ఎంఈఓ, గ్రామ వేల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద విద్యార్థుల నుంచి ప్రైవేటు పాఠశాలల్లో చేరేందుకు ధరఖాస్తులను గ్రామ సచివాలయాల్లో ఎంఈఓ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకునేలా ప్రతి ఒక్కరూ చిత్తశుద్దిలో పనిచేసి పేద విద్యార్థులకు సాయం చేయాలన్నారు. ఎంఈఓ ద్వారకనాథ్ మాట్లా డతూ మండలంలో 13 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని ఈ విద్యా సంవ త్సరంలో 1వ తరగతిలో ప్రవేశానికి పేద విద్యార్థులు ఉచితంగా విద్యను అభ్య సించేందుకు గ్రామసచివాలయాల్లో ఎంఈఓ కార్యాలయాల్లో ధరఖాస్తు చేసు కునేందుకు పిల్లల తల్లిదండ్రులను ప్రోత్సహించాలని స్థానిక ప్రజాప్రతి నిధులను, వేల్ఫేర్ అసిస్టెంట్లను కోరారు. దరఖాస్తులు ఈనెల 10లోపు స్వీక రిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వేల్ఫేర్ అసిస్టెంట్లు, ఎంపిడిఓ పాల్గొన్నారు.

## గేట్ సాధిస్తే ఉద్యోగాలు గ్యారింటి

**కురబలకోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**



గేట్ పరీక్షల్లో అర్హత సాధిస్తే ఉద్యో గాలు ఖాయంగా లభిస్తాయని గెస్టు లెక్చరర్ వెంకట సిద్దేశ్వర్ చెప్పారు. మంగళవారం మిట్స్ కళాశాలలో సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఆయన గెస్టు లెక్చరర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేట్ ర్యాంకర్లకు ప్రాధాన్యత కల్పిస్తారని తెలిపారు. ఐఐఎస్‌సి, ఐఐటి, ఎన్‌ఐటి వంటి విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ పీజి నేరుగా చేయ వచ్చునన్నారు. ఉన్నత విద్యాసంస్థల్లో గేట్ స్కోర్ ఆధారంగా ఎంటెక్, ఎంఈ, ఎంఎస్ చేస్తున్న సమయంలో విద్యార్తికి నెలకు రూ.12.400ఉపకార వేతనం పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో విభాగాది పతి దీపాంకర్‌రాయ్, సుదీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లవోలు పంచాయితీ మాజీ ఎంపిటిసి మృతి

**కలికిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**



మండలంలోని పల్లవోలు పంచా యతీ మాజీ ఎంపిటిసి తుర్రు వెంకట రమణ (77) కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ సోమవారం మృతి చెందాడు. మంగళవారం కలికిరి మండల మాజీ ఎంపిపి నల్లారి ఆనందరెడ్డి, కలికిరి మండల మాజీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పిఏ క్రిష్ణప్ప పలువురు టిడిపి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పల్లవోలు గ్రామాన్ని సందర్శించి వెంకటరమణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపిటిసి వెంకటరమణ నల్లారి కుటుంబానికి వీరవిధేయుడు ఆయన మృతి వార్త తెలుసుకొన్న మాజీ సిఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయన సోదరుడు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కుమారుడు జయచంద్రాకు ఫోన్ చేసి వారు కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపారు. మాజీ ఎంపిటిసికి భార్య కామక్షమ్మ, కుమారుడు జయచంద్రా, కుమార్తెలు రమాదేవిలు కలరు.

## భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కోఆర్డినేటర్

**పెండ్లిమర్రి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలంలోని భవిత కేంద్రాన్ని మంగళవారం సమితి విద్య జిల్లా కోఆర్డినేటర్ కేశవరెడ్డి తనిఖీ చేశారు. పిల్లల విద్యా ప్రమాణాలను పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఎంఆర్‌పీఎస్ స్కూల్లోని పిల్లలను ఒక్కొక్కరిని లేపి వారి యొక్క పుస్తకాలను చూశారు. వారి సామర్థ్యాలను పరిశీలించారు. పిల్లలు అడి గిన ప్రశ్నలకు సరైన సమాధానాలను ఇచ్చారు. సమావేశంలో ఎలా మెలగాలి, మంచి, చెడులను గురించి తెలుసుకోవాలని సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ

**కేవి.పల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్తః**

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో డ్వాక్రా సంఘాల అక్కచెల్లెమ్మలకు ఆసరా చెక్కులను పంపిణీ కార్యక్రమంను నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొంటారన్నారు. కావున వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కన్వీనర్లు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచిలు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలనికోరారు.

## ప్రతి ఇంటి గడప తొక్కనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి స్టిక్కర్లు అందించే కార్యక్రమానికి వైకాపా శ్రీకారం చుట్టబోతోంది. ఈ క్రమంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ప్రతినిధులను నిత్యం ప్రజలలో ఉండే రీతిలో ఎప్పటికప్పుడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి స్టిక్కర్లతో పాటు, ప్రజలు వాడుతున్న సెల్‌ఫోన్లకు స్టిక్కర్లు అతికించే కార్యక్రమాన్ని మొదలు పెట్టబోతోంది. గృహ సారథులు, గ్రామ వార్డు వాలంటీర్ల ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి తిరగనున్నారు. ఈ మేరకు మంగళవారం కడప నగరంలోని అపూర్వ సమావేశ మందిరంలో కన్వీనర్లు, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులతో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప నగర మేయర్ కె.సురేష్‌బాబులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్దేశించి వారు మాట్లాడుతూ వాలంటీర్లు, గృహసారథులు, వైకాపా ప్రజా ప్రతి నిధులు, నాయకులు ఇంటింటికి వెళ్లి గృహస్థులను కలవనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలపై వివరాలు తెలుసుకుంటటారు. మా నమ్మకం నువ్వే జగన్ అని రాసి ఉన్న స్టిక్కర్‌ను ఇంటికి అంటిస్తారన్నారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తామని కూడా చెప్పారు. ఈనెల 7వ తేదీ నుంచి 14 రోజుల పాటు కడప నగరంలో ప్రతి ఇంటికి వెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు అఫ్జల్‌ఖాన్, వైకాపా నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో ఏపీలో బీజేపీ

**ములకల చెరువు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



ములకల చెరువు మండలం బుర కాయలకోట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అసెంబ్లీ కన్వీనర్ మంగరాజు ఆధ్వర్యంలో నియోజక వర్గ బూతు స్వశక్తి కరుణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు డా.ఏవీ సుబ్బారెడ్డి, పొలిటికల్ ఫీడ్ బ్యాక్ నెంబర్ సాయిలోకేష్, బీజేపీ రాష్ట్ర సహకార సెల్ కన్వీనర్ బి.గోపాల్‌రెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూడా నూటికి 75శాతం మంది మోదీని అభిమాని స్తున్నారని ప్రతి ఒక్క పథకంలో కూడా కేంద్ర ప్రభుత్వం వాటా ఉన్నదని అనేక పథకాలు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజల కోసం చేపట్టిందని ఇప్పుడు పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యం మరియు పనికి ఆహార పథకం, మరుగుదొడ్లు, గ్రామాలు అనుసంధానం చేస్తూ తారురోడ్డు, మహిళా గ్రూపులకు వడ్డీ లేకుండా రుణాలు ఈ పథకాలన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందని రాబోవు 2024 ఎన్నికల్లో నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలిపించాలని అందరూ కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానించడం అయిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఫరీద్‌బాబు, మండల అధ్యక్షులు పీవీ జయరామిరెడ్డి, చింతల శంకరమూర్తి, పీటీఎం నాయకులు కార్యం శంకర్, పూల నాగరాజు, కమ్మచెరువు బాషా, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లస్వామి నాయక్, లీగల్ సెల్ కన్వీనర్ అమర్నాథ్, శోభారాణి, మనోహర్ గౌడ్, ద్వారకనాథ్, రంగారెడ్డి, మురళీ పాల్గొన్నారు.

## నాటు సారా కర్ణాటక మద్యం ధ్వంసం

**ములకల చెరువు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



వివిధ కేసుల్లో పట్టుబడిన 13లక్షలు విలువ చేసే నాటు సారా, కర్ణాటక మద్యం ధ్వంసం చేసినట్లు మదనపల్లె ఎస్‌ఈబీ ఈఎస్ మధుసూదన్ తెలిపారు. అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన సారా, మద్యాన్ని మంగళవారం మదనపల్లె ఎస్‌ఈబీ ఎస్‌ఈ మధుసూదన్, ఏఈఎస్ రాధాకృష్ణ సమక్షంలో స్థానిక విద్యుత్తు ఉప కేంద్రం సమీపంలో ధ్వంసం చేశారు. ములకల చెరువు ఎస్‌ఈబీ కార్యాలయం పరిధిలో 2019 నుంచి 2022 వరకు స్వాధీనం చేసుకున్న 530 లీటర్లు నాటు సారా, 24037 కర్ణాటక మద్యం ప్యాకెట్లను ధ్వంసం చేశారు. వీటి విలువ సుమారు రూ.13లక్షలు ఉంటుందని, అధికారులు తెలిపారు. ఈ మద్యాన్ని ట్రాక్టరు ద్వారా తొక్కించి ధ్వంసం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఈబీ సీఐ మల్లిక, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల జీవితాల్లో వెలుగు నింపిన సీఎం

### ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

**పెద్దతిప్ప సముద్రం ఏప్రిల్ 4, ప్రభాతవార్త**



పొదుపు సంఘాల మహిళలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు అండగా నిలిచారని తంబళ్లపల్లి నియో జకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి తెలిపారు. పెద్ద తిప్ప సముద్రంలోని పిటిఎం. కందుకూరు గ్రామల పంచాయతీలకు మంగళవారం రోజున పర్యటించారు. అనంతరం పొదుపు స్వయం సంఘాల మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులు. కార్యకర్తలు మహిళలు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి కు ఘన స్వాగతం పలికారు. కేంద్రమైన పిటీఎం గ్రామంలో కింగ్ ఫంక్షన్ హాల్ మహిళ లతో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమావేశాల్లో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ప్రస్తుతం గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులపై ప్రభుత్వ అధికారులతో అభివృద్ధి పనులపై సమావేశంలో తెలియజేయాలని ఆదేశిం చారు. వైయస్సార్ ఆసరా ద్వారా చెక్కును మహిళ లకు అందజేశారు కార్య క్రమంలో ఎంపిపి జి.మహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న. సచివాలయాల మండల కన్వీనర్ డ్రిప్ రమణ.మహిళా కన్వీనర్ అనిత చక్రవర్తి. ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. ఇంచార్జ్ తహసిల్దార్ విద్యా సాగర్. వెలుగు ఏటీఎం సాంబశివ. నియోజకవర్గ మండల గ్రామీణ ప్రాంత వైసీపీ నాయకులు. గ్రామ పంచాయతీ సర్పంచులు. ఎంపిటీసీలు. వాటర్ షెడ్ చైర్మన్లు. స్కూల్ కమిటీ చైర్మన్‌లు. సచివాలయ కన్వీనర్లు. వాల్ ఇంటర్లు. గృహసారథులు. మండలంలోని పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## మహిళాసాధికారతే ధ్యేయంగా పథకాలు అమలు

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**పీలేరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్తః**



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న చర్యలతో దేశంలోనే ఏపీలోనే పొదుపు సంఘాలు ఆదర్శంగా నిలుస్తు న్నాయని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 12 శాత డ్వాక్రా గ్రూపులకు రూ.13.87 కోట్లు, పీలేరు మండలంలోని 1274 పొదుపు సంఘాలలోని అక్కచెల్లెమ్మలకు రూ.13,87,15,610లు నిధులు వైఎస్సార్ ఆసరా మూడో విడత కింద విడుదల చేసినట్లు చెప్పారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రగతి పథంలో డ్వాక్రా సంఘాలు ప్రభుత్వం చేపట్టిన చర్యలు పథకాల అమలు కారణం గా పొదుపు సంఘాల ఆర్థికాభివద్ధి పెరిగిందన్నారు. బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై వడ్డీ శాతం తగ్గించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. సీఎం జగనన్న నేతృత్వంలోనే రాష్ట్ర ప్రభుత్వం మహిళ అభ్యున్నతికి, రక్షణకు మహిళల ఆత్మ గౌరవానికి పెద్ద పీఠ వేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు పదవుల్లో 50 శాతం రిజర్వేషన్లు, మహిళల రక్షణకు దిశయాప్, మహిళల పేరుతో ఇళ్ల స్థలాలు, పక్కాగృహాలు మంజూరు, పేదరిక నిర్మూలనకు ఆసరా, చేయూత, సున్నా వడ్డీ పథకాల అమలుతో మహిళలకు మంచి జరుగుతోందన్నారు. మహిళా సాధికారత విషయంలో నేడు ఇతర రాష్ట్రాలు సైతం ఏపీ వైపు చూస్తున్నా యన్నారు. సీఎం జగనన్న ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలులో రాజీ పడటం లేదన్నారు. ఏపీలో డ్వాక్రా మహిళలకు సుమారు రూ.25వేల కోట్లుకు పైగా రుణమాఫీలో ఇప్పటివరకు దాదాపుగా రూ.9కోట్లుకు పైగా రూపాయలు రుణమాఫీ సొమ్మును విడుదల చేసినట్లు వెల్లడించారు.

## రైతుల సంక్షేమం మిథున్‌రెడ్డి ధ్యేయం

**పీలేరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్తః**



రైతుల సంక్షేమమే ఎంపీ మిథున్‌రెడ్డి ధ్యేయం అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు .మంగళవారం స్థానిక వారపు సంతలో రైతులకు ఉచితంగా తమ ఉత్పత్తులు అమ్ముకునేందుకు టోకెన్లు పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో పంపినీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ తన సొంత నిధులు రూ.12లక్షలు పీలేరు పంచాయతీకి వారపుసంతకు రుసుము గా చెల్లి ం చారని తెలిపారు. ఇప్పటి నుంచి ఏడాదిపాటు రైతులు వారపు సంతలో ఎవరికి గేటు చెల్లించకుండా కూరగాయలను ఆహార సామగ్రిని అమ్ముకో వచ్చని ఇందు వలన ప్రజలకు సరసమైన ధరలకు ఆహార పదార్థాలు లభిస్తాయన్నారు. అన్ని విధాల ప్రజలకు అండగా ఉన్నా సీఎంను మళ్లీ వచ్చే ఎన్నికల్లో గెలిపించి రెండో సారి రాష్ట్రానికి జగన్‌ను సీఎం చేయాలని కోరారు. ఈసందర్బంగా ఎంపీ పంపిన రూ.12లక్షల నగదును ఎమ్మెల్యే పంచాయతీ కార్యదర్శి రెడ్డిప్రసాద్ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, జడ్పీకోఆప్షన్ సభ్యులు షఫీ, వైఎస్ ఎంపీపీలు హరిత, రైల్వే చలపతి, మాజీ ఎంపీపీ మహిత, వైకాపా మండల కన్వీనర్ జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు స్టాంపులు నరసిం హారెడ్డి వైకాపా నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణుల నమోదు సక్రమంగా చేయాలి

**దువ్వూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో పని చేసే ఆశా, ఆరోగ్య కార్యకర్తలు గర్భవతుల నమోదును 12 వారాల్లోపు పూర్తి చేయాలని వైద్యాధికారి డా.షమీరా అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీ నందు ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కష్టతరమైన గర్భవతులను గుర్తించడం, వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయించడం, తల్లిపాలు, పౌష్టికాహారం, కుటుంబ డాక్టర్, అంటువ్యాధుల నియంత్రణ, వడదెబ్బ, బడిపిల్లల కార్యక్రమం, బాల్య వివాహాలు వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లింగ వివక్ష లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో చింతకుంట ప్రాథమిక వైద్యాధికారులు డా.శిరీష, రోహిణి, సీహెచ్‌వో విజయకుమారి, ఆరోగ్య విస్తరణాధికారులు శివరా మయ్య, మురళీధర్‌మూర్తి, మేరీ సువర్ణ, సచివాలయ ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## 6 నుంచి హుసేన్ వల్లీ ఉరుసు ఉత్సవాలు

**దువ్వూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చింతకుంట గ్రామ పరిధి, మీర్‌జగాన్‌పల్లెలో వెలసిన శ్రీ నెమళ్లదిన్నె హుసేన్ వల్లీ ఉరుసు ఉత్సవాలు ఈనెల 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 6న గంధం, 7న ఉరుసు ఉత్సవాలుంటాయన్నారు. 2 రోజుల పాటు జరిగే ఉరుసు ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా 7న మధ్యాహ్నం 2 నుంచి ఒంగోలు జాతి ఎద్దులకు బండలాగుడు పోటీలుంటాయన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఎద్దుల యజమానులకు రూ.40వేలు, 30, 20, 10 వేలు బహుమతు లుంటా యన్నారు. గురు, శుక్రవారాలు అన్నదానం ఉంటుందని భక్తులు పాల్గొనాలని కోరారు.

## 6న ఉచిత కంటివైద్య శిబిరం

**పీలేరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్తః**

గురువారం వాల్మీకిపురం గ్రామ పంచాయతీ ఆఫీసు నందు తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడునని ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈశిబిరానికి వచ్చువారు తమ వెంట ఆధార్‌కార్డును తీసుకు రావలెనని ప్రెసిడెంట్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. వివరాలకు 9441572744, 94400080402లకు సంప్రదించాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దువ్వూరు వాసి మృతి

**దువ్వూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మురళీనగర్ గ్రామానికి చెందిన చింతకుంట చంద్ర మోహన్‌రెడ్డి (30) ఒంగోలులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మురళీనగర్‌కు చెందిన కృష్ణమోహన్‌రెడ్డి వృత్తి రిత్యా వరి కోత మిషన్ పెట్టుకొని జీవనోపాధి పొందుతున్నాడు. అందులో భాగంగా ఒంగోలు పరిధిలో వరి కోతలు కోసేందుకు మిషన్ తీసుకెళ్లి అక్కడి నుంచి ద్విచక్ర వాహనంలో ఒంగోలుకు వస్తుండగా ప్రమాదం జరిగి అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. బతుకు దెరువు కోసం వెళ్లి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మంగళవారం గ్రామస్థులు అంత్యక్రియలు జరిపారు.

## గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

**జమ్మలమడుగు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జమ్మలమడుగు మున్సిపల్ పరిధిలోని కన్నెలూరు గ్రామంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఇందులో ఎమ్మెల్యే డా.మూలే సుధీర్‌రెడ్డి పాల్గొని వైసీపీ నాయకులు, అధికారులతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి ఏ మేరకు లబ్ధి చేకూరిందో తెలుసుకొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైస్ ఛైర్మన్ సింగరయ్య, కోఆప్షన్ సభ్యులు ఫయాజ్‌బాషా, గజ్జల లక్ష్మమయ్య, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, హౌసింగ్, విద్యుత్తు అధికారులు, పలువురు అధికారులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో ఉద్యోగ మేళా

**వేంపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**



ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ ప్రాంగణంలో హెటెరో డ్రగ్స్ కంపెనీల ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం ఆ కంపెనీ ఇంజినీరింగ్4 విద్యార్థులకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో జరిగిన ఉద్యోగ మేళాలో దాదాపు 19మంది కెమికల్ ఇంజినీరింగ్4 విభాగానికి చెందిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి వార్షిక వేతనం రూ.3.50లక్షలు ఉంటుందన్నారు. వీరి ఎంపిక పట్ల ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.చెంచురెడ్డి, వైస్ ఛాన్సలర్ విజయ్‌కుమార్, డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణిలు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ విభాగం అధికారులు డాక్టర్ నాగరత్న కిషోర్, సుందర్, శ్రీనివాస్, రవిబాబు పాల్గొన్నారు.

## సీసీఆర్ జాయింట్ సెక్రెటరీ నియామకం

**వేంపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**



కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి కడపజిల్లా జాయింట్ సెక్రెటరీగా వేంపల్లెకు చెందిన గూడూరు రామచంద్ర నియమితులయ్యారు. ఇటీవల కర్నూలులో జరిగిన సీసీఆర్ జనరల్ బాడీ మీటింగ్‌లో ఈయనకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ ఫౌండర్ అనీల్‌కుమార్, ఏపీ ఇన్‌ఛార్జి ప్రసాద్, కర్నూలు ఇన్‌ఛార్జి దేవరాజ్, జిల్లా కోఆర్డినేటరు బండి గణేష్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## చిన్నవెంతుర్లలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం

**జమ్మలమడుగు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



మైలవరం మండలం బెస్తవేముల పంచాయతీ పరిధిలోని చిన్నవెంతుర్ల గ్రామంలో మంగళవారం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వంలో పెరిగిన నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలపై చేస్తున్న అరాచక అవినీతి, దోపిడీ పాలన గురించి క్లుప్తంగా వివ రించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణఆరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండయ్య యాదవ్, పాపిరెడ్డి, రాయల్ కిరణ్, రామనాథ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అబ్దుల్, గంగయ్య, సుధీర్‌రెడ్డి, నిలకంఠారెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బూసిరెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## మాలమహానాడు అధ్యక్షుడిగా గోపాల్ దాస్ రాజశేఖర్

**జమ్మలమడుగు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు మండలం మాల మహానాడు అధ్యక్షుడిగా గోపాల్ దాస్ రాజశేఖర్ ఏకగ్రీవ ఎన్నికను మాల మహానాడు రాయలసీమ జిల్లాల కార్య దర్శి పొన్న తోట జయచంద్ర తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా పొన్నతోట జయచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా పొన్నతోట జయచంద్ర మాట్లాడుతూ మాల మహా నాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగం సంజీవ, జిల్లా అధ్యక్షుడు రవి ఆదేశాలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన గోపాల్ దాస్ రాజశేఖర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

**జమ్మలమడుగు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ అన్న యోజన పథకం కింద ఉచితంగా రేషన్ పంపిణీ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ బియ్యాన్ని కూడా సక్రమంగా పంపిణీ చేయడం లేదని బీజేపీ ఎస్సీ మోర్చ నాయకులు మేకల ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా జమ్మల మడుగు నియోజక వర్గంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సక్రమంగా రేషన్ పంపిణీ జరగడం లేదన్నారు. తక్షణమే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని డిప్యూటీ తహసీల్దారు తేజస్వినికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుందవరం పుష్పరాజ్, పెద్దులయ్య, రవికుమార్, బాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లాంఛనాలతో దర్గా వార్షిక ఉరుసు ఉత్సవం

**కమలాపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



కమలాపురం పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ హజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాదిరి, శ్రీ హజరత్ దస్తగీర్‌షా ఖాదరీ, శ్రీహజరత్ మౌలానా మౌల్వీ ఖాదర్ మొహియుద్దీన్ షా ఖాదరీ శ్రీహజరత్ జహీరుద్దీన్ షా ఖాదిరి ఖుద్దన సిర్రహుం వార్ల ఉరుసు కుల మతాలకతీతంగా హిందూ ముస్లిం సోదరులు ఐకమత్యంగా జరుపుకునే 103వ ఉరుసు ఉత్సవాలు నాలుగు రోజుల పాటు ఘనంగా జరుగనున్నాయి. ఏప్రిల్ 5వ తేదీ ప్రారంభమయ్యే ఉరుసు ఉత్సవాలు ఏప్రిల్ 8వ తేదీతో ముగియనున్నాయి. ఇది ఇలా ఉండగా దర్గా ఉరుసును ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన మైనార్టీ సంక్షేమశాఖ ప్రభుత్వం తరుపున ప్రోటోకాల్ లాంఛనాలతో పాటు చాదర్‌ను కలెక్టర్ సమ ర్పించాలని ఉత్తర్వులు వెలువడినట్లు తెలిపారు. నేటి నుంచి మూడు రోజుల పాటు దర్గా ఉరుసు ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ఉరుసును ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని ఆదే శాలు జారీ చేయడంపై దర్గా పీఠాధిపతులు మత పెద్దలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమలాపురం ఉరుసుకు ఏపీ, తెలంగాణల నుంచే కాక మహారాష్ట్ర తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాల నుంచి ఇప్పటికే భారీగా తరలివచ్చిన శిష్యులు భక్తులతో పుర వీధులు కోలాహలంగా మారాయి.

## సామాజిక సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్

**బద్వేలు, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :**



బాపూజీగా ఆప్యాయంగా పిలువబడే బాబూ జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయ సూత్రదారి, సామాజిక సంస్కర్త, అణగారిన వర్గాల గుండె చప్పుడని బిజివేము ల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకట సుబ్బారెడ్డి అన్నారు. ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్వహించే మానవతా దినోత్స వాన్ని కళాశాలలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజకీయ వేత్తగా భారత దేశ చరిత్రలో ప్రసిద్ధిగాంచిన గొప్ప వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రులు నిర్వహించారన్నారు. అలాంటి మహా నీయుల త్యాగాలు ఎన్నటికీ మరువలేమని పేర్కొన్నారు. కార్య క్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనియన్ సమన్వయకర్తలు డా॥ దొరస్వామి నాయక్, ఈశ్వరయ్య, మహేష్, రాఘవరెడ్డి, శ్రీనివాసులు, బాలయ్య, విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి కష్టపడాలి

**రాయచోటి టౌన్, ఏప్రిల్ 04ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రాష్ట్ర రాజకీయ వ్యవహారాల సలహాదారుడు సాయిలోకేష్, రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్‌లు అన్నారు. రాయచోటి పట్టణం బిజెపి కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశా నికి ముఖ్య అతిథిగా ఎ.వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం నుండి వచ్చే సంక్షేమ పథకాల ఇంటింటికి వెళ్లే ప్రజలకు తెలియజేయా లని రాజంపేట పార్లమెంట్‌లోని బూత్ కమిటీలు అత్యున్నత స్థానాల్లో నిలపాలని కోరారు. అసెంబ్లీ కన్వీనర్ శివగంగారెడ్డి ఈనెల 6వ తేదీ బిజెపి ఆవిర్భావ దినో త్సవం విజయవంతం చేయాలని కోరారు. 8 రోజుల పాటు పలు సేవా కార్య క్రమాలు చేయాలని నిర్ణయించడం జరిగింది. 6వ తేదీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రసంగాన్ని ప్రజలందరిని ఆహ్వానించి వినిపించాలని

## దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు దార్ల నాగేశ్వరరావు

**రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు నియోజకవర్గ దళిత హక్కుల పోరాటసమితి దళిత అధ్యక్షులుగా దార్ల నాగేశ్వరరావును ఎన్నుకొన్నట్లు ఆయన తెలిపారు. ఆయన ఇటీవల కాలంలో సిపిఐ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న సందర్భంలో ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం నియోజకవర్గ దళిత హక్కుల పోరాటసమితి అధ్యక్షులుగా నియమించారని ఆయన తెలిపారు.

## అమరావతినే రాజధానిగా అభివృద్ధి చేయండి

### టిడిపి మైనార్టీ నాయకులు

మదనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



అమరావతినే ప్రజా రాజధానిగా ప్రకటించి అభివృద్ధి చేయాలని టిడిపి ముస్లింమైనార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ పఠాన్‌ఖాదర్‌ఖాన్ తెలిపారు. మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి రైతులు పక్షాన వేసిన కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో జరుగుతున్న వాదనల్లో తన కేసును కూడా స్వీకరించి తన వాదనను కూడా వినడానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అమరావతి పరిరక్షణ సమితి, రైతుల ఇతర సంఘాల వారు అమరావతి రాజదానిగా కొనసాగాలని కోర్టును ఆశ్రయిం చడం జరిగిందన్నారు. మూడు రాజధానుల పేరిట ప్రజలను గందర గోళంలో పెట్టిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మూడుముక్కులాటకు తెర దించాలన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల తీర్పుతో నైనా ముఖ్యమంత్రి మనసు మార్చుకొని అమారవతిని రాజధానిగా ప్రకటిం చాలన్నారు. కార్యక్రమంలో టిడిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్, శ్రీరాములు, మహబూబ్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

## మాజీ సీఎం ఎన్టీ రామారావుకు భారతరత్న ప్రకటించాలి

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:



సినీరంగ కళామతల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ ఎన్టీ రామారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని జడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ టీడీపీ రాష్ట్ర నాయకులు జి.లక్ష్మీరెడ్డి అన్నారు. రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని రాష్ట్రపతికి పోస్టు కార్డుల ద్వారా వినతి పత్రాలు పంపే కార్యక్రమాలను లక్ష్మీరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో వారి చేతులతో పోస్టు కార్డులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వినతులు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీరంగ వెండితెర మీద కృష్ణుడు, రాముడుగా ఎన్నో ఉత్తమమైన పాత్రలు పోషించిన ఎన్టీ రామారావు తెలుగు ప్రజల సమస్యలు పరిష్కారం కోసం వారికి అండగా ఉండేందుకు తెలుగు దేశం పార్టీని స్థాపించిన ఆయనకు భారతరత్నం బిరుదు ప్రకటించాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి వాటిని గుర్తు చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రఘునాథరెడ్డి, ఓబుల్‌రెడ్డి, విజయ్ రెడ్డి, చోటు, బాషా పాల్గొన్నారు.

## తెదేపాలో చేరింది కేవలం 20 కుటుంబాలే

కమలాపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ఏపీ ప్రజానీకానికి శ్రీరామరక్ష లాంటివని మండల వైసీపీ కన్వీనర్ సుధా ఉత్తమారెడ్డి, జడ్పీటీసీ భర్త లింగాల రాజశేఖర్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్‌ఛైర్మన్ వెంకట సుబ్బారెడ్డి, జమ్మాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. జంబాపురం గ్రామ పంచాయతీలో గత శుక్రవారం పంచాయతీ పరిధిలోని గొల్లపల్లె సలితిమ్మాయపల్లె గ్రామాలకు చెందినవారు తెదేపా ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో తెదేపాలో చేరగా మరలా వారిలో అధిక సంఖ్యాకులను మంగళవారం వైసీపీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగావైసీపీ నాయకులు మాట్లాడుతూ జంబాపురం గ్రామ పంచాయతీలోని గొల్లపల్లె సలితిమ్మాయపల్లె గ్రామాలలో కొందరిని మాత్రమే వారి పలుకుబడితో తెదేపాలో పుత్తా సమక్షంలో చేర్చుకున్నారన్నారు. వందల కుటుంబాలను చేర్చుకున్నట్లుగా ప్రకటిం చడంతో పంచాయతీలోని గొల్లపల్లె, సలితిమ్మాయపల్లె ప్రజలలో తిరుగుబాటు మొదలైందన్నారు. లేనిది ఉన్నట్లు బూచివేసి చూపించి రాజకీయ ప్రయోజనం పొందాలని చూసిన నాయకులకు పంచాయతీలోని గొల్లపల్లి చలితిమ్మాయపల్లె ప్రజలు తగిన బుద్ధి చెప్పి మరలా వైసీపీలోకి స్వచ్ఛందంగా వచ్చారన్నారు. గొల్లపల్లి చలి తిమ్మాయపల్లె గ్రామాల్లో టీడీపీలో కొత్తగా చేరిన వంద కుటుంబాలను చూపిస్తే తాను చేసిన సవాల్‌కు కట్టుబడి ఉంటానని సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు ఇందిరెడ్డి సుధాకర్‌రెడ్డి, గంగిరెడ్డి, పిల్ల మంచాలుగారి శ్రీనివాసులరెడ్డి, గురివిరెడ్డి, రామకృష్ణారెడ్డి, పాల గంగిరెడ్డి, గంగిరెడ్డి, గంగాదర్‌రెడ్డి, దస్తగిరిరెడ్డి, గంగిరెడ్డి, తప్పెట్ల గంగిశెట్టి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## చిరుద్యోగిని ఆదుకున్న వైసిపి నాయకులు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 4, ప్రభాతవార్త



రెండు రోజుల క్రితం దొంగల బారినపడి మోసపోయిన చిరుద్యోగి పవన్ కుమార్ రెడ్డికి బాసటగా నిలిచి ఆదుకున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి తన వంతుగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయగా, అదే బాటలో వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి 50 వేల రూపాయలు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 45వ సచివాలయం అడ్మిన్ పవన్ కుమార్ రెడ్డి గత నాలుగు రోజుల క్రితం రూ.2,86,000 లను ఐసీసీ బ్యాంకులో పన్ను డిపాజిట్ చేయడానికి వెళ్ళగా ఆ డబ్బు మొత్తం దొంగలు కాజేసిన విషయం తెలిసిందే. కాగా ఇందుకు చలించిన వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి ప్రభుత్వ విధులలో భాగంగా దొంగల చేతిలో మోసపోయిన ఆ చిరుద్యోగి పైన ఆర్థిక భారం పడకూడదని తన వంతుగా లక్ష రూపాయలు, కాకర్ల నాగ శేష రెడ్డి మరొక 50,000 కలుపుకొని మొత్తం ఒక లక్షా 50వేల రూపాయలను కమిషనర్ వెంకట రమణయ్య చేతుల మీదుగా పవన్ కుమార్ రెడ్డి కి అందిం చారు. ఈ సందర్భంగా చిరుద్యోగి పవన్ ను ఆదుకున్న వైసీపీ నాయకులకు తోటి సచివాలయ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.

## పేద విద్యార్థులకు బట్టలు పంపిణీ

రామాపురం, ఏప్రిల్ 04ప్రభాతవార్త:



మండలంలోని హసనాపురం గ్రామం లోని తెలుగు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉర్దూ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలో చదువు తున్న 120 మంది బాల బాలికలకు ఉచితంగా బట్టలను ఆర్ఆర్ స్టోన్ క్రషర్ రాయచోటి వారి ఆధ్వర్యంలో మంగళవారం రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కష్టపడి చదివి ఉన్నత స్థాయి వెళ్లాలన్నారు. విద్యార్థులు చదువు మధ్యతో ఆపకుండా కష్టపడి చదవాలన్నారు. భవిష్యత్‌లో తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆయన విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ఈశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, చంద్రమౌళి, భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, సుభహాన్, దివ్యకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

రామసముద్రం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జడ్పి హై స్కూల్‌లో ఏపి మోడల్ స్కూల్ నందు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రామసముద్రం హైస్కూల్ నందు 252 మందికి గానూ ఒక్క విద్యార్థి గైర్హాజరు అయ్యారు. మోడల్‌స్కూల్ నందు 245మందికి గానూ ఇద్దరు పరీక్షలకు హాజరు కాలేదు. ఈ పరీక్షా కంద్రాలను స్పెషల్ అధికారి రంగస్వామి, ఎస్ఐ రవీంద్రబాబు, ఎస్ఐ చంద్రశేఖర్‌రాజు, మహిళా పోలీసులు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

## అధికారుల సోది పదే పదే చెప్పేదే..

### – షరా మామూలే.. ఇది బి.కొత్తకోట మండల సమావేశం

బి.కొత్తకోట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:



బి.కొత్తకోట మండల మీట్‌లో కొత్త దనం లేకపోగా షరా మామూలుగా అధికారులు రావడం సోదీ చెప్పడం ప్రజా ప్రతినిధులు వినడం వెళ్లడం ఇదే తంతు కొనసాగింది. మంగళవారం మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, సింగిల్ విండో ప్రెసిడెంట్ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో జరిగింది. ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి బి.కొత్తకోట మండలాన్ని అభివృద్ధి వైపు మళ్లించారని మరింత అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. పీఆర్ ఇంజినీర్ అన్సూర్ మాట్లాడుతూ మారుమూల గ్రామానికి రోడ్లు, లింకు రోడ్లు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నట్లు వివరణ ఇస్తుండగానే సభ్యులు కొందరు పలు రోడ్లు గుంతల మయం అయ్యాయని సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోలేదన్నారు. వ్యవస్థాపక శాఖ ఇన్‌ఛార్జి అధికారిణి ప్రేమలత మాట్లాడుతూ రైతులకు ట్రాక్టర్లు పంపిణీ, రైతు భరోసా, ఆర్‌బీకే ద్వారా విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, క్రిమి సంహారక మందులు పంపిణీపై వివరణ ఇచ్చారు. తహసీల్దారు ధనుంజయులు జగనన్న కాలనీలకు స్థలాల కేటాయింపు నిరుపేదలు సాగు చేసుకునే భూములకు వారి పేరుతోనే పట్టాల పంపిణీ చేపడతామని ఇప్పటికే 6.5 ఎకరాల భూమి నిరుపేదలకు పంచి పెట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సాగు చేసుకునే పేద వారికి పట్టాల పంపిణీతో న్యాయం చేస్తానన్నారు. హౌసింగ్ ఏఈ మాట్లాడారు. ఎంఈవో రెడ్డి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ లో 25 శాతం ఫ్రీ ఎడ్యుకేషన్ కల్పించడం జరిగిందని అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. డా.నిరంజన్ మండలంలో మలేరియాతో పాటు పలు వ్యాధుల నివారణపై ముందస్తు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. నాయిన్ బావి సర్పంచ్ జయరామిరెడ్డి మాట్లాడుతూ గట్టు నుంచి కొండల మడుగు గ్రాస్ వరకు ఆర్టీసీ బస్సులు నిలపకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారన్నారు. మండల మీట్‌లో ఏపీఎం ఆర్బీకే ఛైర్మన్ అనిత సంజీవిరెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు అరుణ్‌కుమార్, వైస్ ఎంపీపీ ఖాదర్‌వల్లీ, కోఆప్షన్ నాసీర్, మండల స్థాయి అధికారులు, థామస్‌రాజ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినిపై యువకుల లైంగిక వేధింపులు

బి.కొత్తకోట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

పదో తరగతి విద్యార్థిని ఇరువురు యువకులు లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటన బి.కొత్తకోటలో చోటు చేసుకుంది. యాలగిరి వారిపల్లెకు చెందిన ఓ పదో తరగతి అమ్మాయి సోమవారం పది పరీక్షలు రాయడానికి బి.కొత్తకోటకు వచ్చి పరీక్షలు అనంతరం స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా తాను చదువుకున్న బడి కాయలపల్లె స్కూలు టీచర్లతో మాట్లాడదామని అక్కడ బస్ దిగింది. అయితే మధ్యాహ్నం బడి కావడం ఎవరూ లేకపోవడంతో తిరిగి వెళ్లడానికి ఆటో కోసం రోడ్డుపైకి వచ్చింది. అదే సమయంలో బడి కాయలపల్లికి చెందిన సందీప్ ఆ బాలికను తనను ఎందుకు ప్రేమించవని బలవంతం చేశాడు. అతడు గత మాసాలుగా ఆ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు సమాచారం. అదే సమయంలో సందీప్ స్నేహితుడు నిరంజన్ రోడ్డుపైన ఎందుకు బయట ఎక్కడైనా మాట్లాడుకుందామని బండి ఎక్కమని బాలికను బలవంతం చేశాడు. ఆమె కేకలు వేయడంతో అదే సమయంలో ఆ దారివెంట వెళ్తున్న వెంకటరమణ అనే వ్యక్తి రావడంతో వారి ఇరువురు పరారయ్యారు. ఈ విషయమై బాలిక తల్లిదండ్రులు మేనమామలు బి.కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు ఎస్సై రామ్మోహన్ ఇరువురు యువకులపై పోక్సో కేసు నమోదు చేశామని త్వరలో వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపుతామని ఆయన విలేకరులకు తెలిపారు.

## అర్హులకే అంగన్‌వాడీ ఉద్యోగాలు

### ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



అర్హత ఉన్నవారికే అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. మంగళవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో మదన పల్లె, తంబళ్ళపల్లె, వాల్మీకిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు ఆర్డీఓ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ పోస్టులు ధరఖాస్తులు చేసుకొన్న అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలు, గర్భవతులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై ప్రశ్నలు అడిగి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మూడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిల్లో 31పోస్టులు ఖాళీగా ఉండగా 49మంది అభ్యర్థులు హాజరయ్యారు. 7 అంగన్‌వాడీ వర్కర్ పోస్టులు, 30హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ పీడి ధనలక్ష్మి, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ లక్ష్మీ, సిడిపిఓలు సుజాత, నాగవేణి, భారతి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు ఇండ్ల నిర్మాణం పూర్తి

### హౌసింగ్ ఏఈ దీనదయాల్‌రాజు

మదనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



మదనపల్లె నియోజకవర్గంలోని అర్బన్, రూరల్ మండలాల్లో ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేసి పూర్తి చేయడం జరుగుతుందని హౌసింగ్ ఏఈ దీనదయాల్‌రాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లె అర్బన్ పరిధిలో 5706ఇండ్లు మంజూరు కాగా వీటిలో ఇప్పటి వరకు 1559ఇండ్లు పూర్తి అయ్యాయన్నారు. రూరల్ మండలంలో 46 07 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 1414ఇండ్లు పూర్తి అయ్యాయన్నారు. మిగతా ఇండ్లు వివిధనిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పోతబోలు లేవుట్‌లో ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.

## ఘనంగా నల్లగంగమ్మ జాతర

రామసముద్రం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



మండలంలోని చెంబకూరు పంచా యతీ పాతూరు హరిజనవాడలో మంగళ వారం నల్ల గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి గ్రామస్థులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, మహిళలు దీలు బోణాలు పట్టి మొక్కులు తీర్చుకొన్నారు. మొదటగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారిగుడికి ప్రత్యేకంగా విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## 6, 7వ తేదీలలో ఆసర్ల గంగమ్మ తిరుణాల

గాలివీడు, ఏప్రిల్ 04ప్రభాతవార్త:



మండలంలోని నడింపల్లి బలిజపల్లె మధ్య పవిత్ర కుళావతి నదీ తీరాన వెలసిన ఏటిగడ్డ శ్రీ ఆసర్ల గంగమ్మ తల్లి తిరుణాల మహోత్సవం ఈనెల 6, 7వ తేదీ గురు, శుక్రవారాలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం సద్దల కూడు నైవేద్యం అమ్మవారికి సమర్పించి, అర్ధరాత్రి అలంకరించిన చాందినీ బండ్లు, కోలాటం, చక్కభజనలతో నిండు తిరుణాలగా మారి భక్తులకు అమ్మవారు దర్శనమిస్తారు. శుక్రవారం ఉదయం బోనాల రూపంలో భక్తులు అమ్మవారికి మొక్కుల రూపంలో చెల్లించుకుంటారు. తిరుణాల సందర్భంగా గత వారం రోజులుగా గాలివీడు టౌన్, చుట్టుప్రక్కల గ్రామాల్లో సోలెం తిప్పుతూ భక్తుల వద్ద నుండి కాయ, కర్పూరం స్వీకరిస్తున్నారు.

## చౌడవరం కుటుంబ సభ్యుల సేవలు పలువురికి ఆదర్శం

### హెచ్‌ఎం కృష్ణమూర్తి

చిట్వేలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



కీ.శే. చౌడవరం రంగారెడ్డి కుటుంబ సభ్యుల సేవలు పలువురికి ఆదర్శమని చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటి ఆధ్వర్యంలో తమ తండ్రి జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకట నరసింహారెడ్డి, సురేంద్రరెడ్డిలు చిట్వేలి హైస్కూల్ గ్రంథాలయానికి పుస్తకాలు, బీరువా వితరణ చేశారు. విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన అనేకరకాల పుస్తకాలను బహుకరించడం గొప్పవిషయమని హెచ్‌ఎం కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు ఎబిఎన్ ప్రసాద్‌లు అన్నారు. దాతలు మాట్లాడుతూ మా తండ్రి ఎక్కువ సమయం గ్రంథాలయంలో గడిపేవారని, ఆయన అభిరుచికి అనుగుణంగా విద్యార్థుల అవసరాలను గుర్తించి సుమారు 30 వేల రూపాయలు విలువైన బీరువా, పుస్తకాలను బహుకరించామని తెలిపారు. సహాయం కోరిన వెంటనే దాతలు స్పందించి పాఠశాల గ్రంధాలయానికి ఎంతో ఉపయోకరమైన విలువైన పుస్తకాలను సమకూర్చడం గొప్ప విషయమని సిహెచ్‌ఎస్ బాధ్యులు గాడి ఇంతియాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కరుణ, సిహెచ్‌ఎస్ ఎస్‌ఆర్ఐ కమిటి గౌరవ సలహాదారులు ఎంవి నరసారెడ్డి, సభ్యులు గాలా శివారెడ్డి, కందుల నరసింహనాయుడు, ఎంవి కృష్ణవంశిరెడ్డి స్కూలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో ఆశా కార్యకర్తలే కీలకం

### – డా.మునికుమార్

తంబళ్లపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలు కీలకంగా వ్యవహరిస్తున్నారని కోసువారిపల్లె డా.మునికుమార్ ప్రశంసించారు. మంగళవారం కోసువారిపల్లె ప్రభుత్వాసు పత్రిలో ఆశాడే కార్యక్రమంలో పాల్గొని వారు చేస్తున్న సేవలను కొనియాడారు. రాబోయే రోజుల్లో సైతం ఆశా కార్యకర్తలు వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ముందుండాలని సూచించారు. ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ వ్యాధుల గుర్తింపు వాటి నివారణకు స్థానిక వైద్య సిబ్బంది సహకారంతో పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో వెంకటరమణ, పీహెచ్‌ఎస్ సుమలత, ఎంపీహెచ్‌ఎస్ లలితమ్మ, మండలంలోని ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక స్వేచ్ఛతోనే మహిళలకు భద్రత

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 4, ప్రభాతవార్త



ఆర్థిక స్వేచ్ఛ ఉంటేనే మహిళలకు భద్రత ఉంటుందని స్వతంత్ర నిర్ణయాలతో ఆర్థిక స్వావలంబన సాధిస్తారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మెప్మా శాఖ ఆధ్వర్యంలో 52 స్వయం సహాయక సంఘాల మహిళల తయారు చేసిన 52 రకాల వస్తువుతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన సందర్శించి వారు చేస్తున్న వస్తువుల అమ్మకాలు రాబడి మిగులు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎంతో శక్తివంతులని ఏదైనా సాధిసారనడానికి ఈ దుకాణ సముదాయం నిదర్శనం అన్నారు. కుటుంబంలో మహిళలతోనే ఆర్థిక క్రమశిక్షణ ఉంటుందన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నమ్మ కమే ప్రతి సంక్షేమ పథకం వారికి లబ్ధి పొందేలా అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే మూడు విడతల నగదును మహిళల ఖాతాలలో జమ చేశారన్నారు. రుణమాఫీతో వచ్చిన నగదు మహిళల వ్యాపారాలకు ఉప యోగపడిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వేముల పల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్లు భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్టా బాలాజీ, ఇర్ఫాన్‌బాష, కమాల్‌బాష, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు తుపాకుల వెంకటరమణ, ఉప్పర మురళి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండా ధనలక్ష్మి, వైసిపి నాయ కులు పాలగిరి ఖాజా, రాయపరెడ్డి మెప్మాఅధికారులు కెజియా, రమణారెడ్డి పాల్గొన్నారు.

## డాక్టర్ ఎం.వి. రమణారెడ్డి అలుపెరుగని యోధుడు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 4, ప్రభాతవార్త



వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే అలుపెరగని పోరాట యోధుడు డాక్టర్ యం వి రమణారెడ్డి పుట్టినరోజు సందర్భం గా వారి సహాయార్థం వికసిత ఫౌండే షన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో పేద మహిళలకు మంగళవారం కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పొందిన మహిళలు ఆనందం వ్యక్తపరిచారు. కార్యక్రమానికి ఎంపిటిసి సునీత, మాజీ కౌన్సిలర్ గుమ్మటమయ్య, లోక సంస్థ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామిడి వీరయ్య యాదవ్, రవి యాదవ్, వికసిత ఫౌండేషన్ సభ్యుడు దస్తగిరి, కొండూరు వెంకటసుబ్బయ్య యాదవ్ పాల్గొన్నారు.

## వైసిపి నుండి 30కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రొద్దుటూరు ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మండలంలోని గోపవరం పంచాయతీ ద్వారకా నగర్‌లో దాసరి గంగ సుధాకర్ యాదవ్‌తో పాటు 30 కుటుంబాలు మంగళ వారం ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయ భాస్కర్ రెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, ప్రొద్దు టూరు పట్టణ అధ్యక్షుడు ఈ.వి. సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, గుండ్లకుంట పెద్ద నాగేంద్ర, శివారం నాగేష్, దాసరి గంగా సుధాకర్, రామనబోయిన సుమంత్, పడవ గోపాల్, వినోద్, మహేష్ , రామన బోయిన సునీల్, సురేంద్ర, చాగలేటి రామిరెడ్డి, దాసరి చిన్న సుధాకర్, గంజిగుంట ధనుంజయ, గొల్ల కుంట చిన్న నాగేంద్ర, కుప్పిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ద్వారకా నగర్ కిట్టు, ద్వారకనాథ్ రెడ్డి, వెంకట కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె ఆర్టీసి వన్‌డిపోకు నాన్‌ఏసి స్లీపర్ బస్సులు

మదనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:




మదనపల్లె ఆర్టీసి వన్‌డిపోకు రెండు నాన్ ఏసి స్లీపర్ కోచ్ బస్సులు మంజూరు అయినట్లు డిపో మేనేజర్ ఎం.వెంకట రమణా రెడ్డి తెలిపారు. ఈ రెండుబస్సులు మదనపల్లె నుంచి హైదరాబాద్‌కు 5691 సర్వీసు ఉంటుందని, సికిం ద్రాబాద్ నుంచి మదనల్లెకు 5692 సర్వీసు నడపనున్నట్లు ఆయన తెలి పారు. బుధవారం ఈ బస్సు సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వెళ్ళే ప్రయాణీకులు ఏసి స్లీపర్ బస్సులను వినియో గించు కోవాలని తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ బస్సులను నడప నున్నట్లు తెలిపారు. ప్రయాణీకులు ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చునని తెలిపారు.

## పేదల భూములు లాక్కొనే చరిత్ర మాది కాదు

### ఎంపీపీ వీరనారాయణరెడ్డి

మైదుకూరు ఏప్రిల్ 4, ప్రభాతవార్త



పేదల భూములు లాక్కు నే చరిత్ర మాది కాదని బ్రహ్మంగారి మఠం ఎంపీపీ వీరనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం చాపాడు మండ లం తప్పెట ఓబాయిపల్లెలో మైదుకూరు టిడిపి ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి వైస్సార్ పార్టీ కార్యకర్తలు దొంగలు అని మాట్లాడం చాలా విడ్డూరంగా ఉందని బ్రహ్మంగారి మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి అన్నారు. సోమవారం మైదుకూరు ఎంపీడీఓ కార్యా లయంలో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ అసైన్మెంట్ కమిటీ 2008లో జరిగిందని అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి కమిటీ లు వేయలేదని ఆరు నెలల క్రితం అసైన్మెంట్ కమిటీ జి.వో తెచ్చిన జగన్ మోహన్ రెడ్డి భూములు లేని నిరుపేదలకు భూమి పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. తరుణంలో టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ వైయస్సార్ పార్టీ నాయకులకె భూమి పట్టాలిస్తున్నా రని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మైదుకూరు ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి పుట్టుకతోనే కోటేశ్వరుడని ఎన్నో దానధర్మాలు చేసిన కుటుంబం ఆయనదన్నాడు. మండల వైస్ చైర్మన్ రఘురామిరెడ్డి మాట్లా డుతూ తను దొంగ అయి ఉండి ప్రతి ఒక్కరిని దొంగ దొంగ అనడం మంచిది కాదని టిడిపి ప్రభు త్వంలో వీఆర్వో లను, ఎమ్మార్వోలను బెదిరించి దొంగ పట్టాలు సృష్టించు కుని భూము లను ఆక్రమించు కున్నది పుట్టా సుధాకర్‌యాదవ్, వారి మనసులేనని అన్నారు. సమావేశం లో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, ఎంపీటీసీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ఖాజీపేటలో పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు

ఖాజీపేట ఏప్రిల్ 4, ప్రభాతవార్త



ఖాజీపేట మండలంలో మినరల్ వాటర్ ప్లాంట్లు వీధికొకటి చొప్పున దర్శనం ఇస్తున్నాయి. పట్టణాలు నుండి పల్లెల వరకు ప్రతి ఒక్కరికి మినరల్ వాటర్ తాగడం అలవాటుగా మారింది. ఈ వ్యాపా రం ఒక దందాగా మారింది విశేషమేమిటంటే ఇక్కడ వీళ్ళు మినరల్ వాటర్ అమ్ముతున్నారా లేదా జనరల్ వాటర్ అమ్ముతున్నారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు తనిఖీ అధికారులకు మామూళ్లు కూడా ఇస్తున్నారనీ ప్రజలు గుస గుసలాడు కుంటున్నారు. క్లోరినేషన్ వాటర్‌లో ఎక్కువ కలుపుతూ ప్రజల ఆరోగ్యా లతో చెలగాటమాడుతు ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం నిర్వహిస్తు న్నారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం వస్తుందని ఈ వ్యాపా రాన్ని నిర్వాహకులు ఎంచుకున్నారు ఒక్కొక్కసారి వాటర్ లో క్లోరి నేషన్ ఎక్కువ కలపడంతో కాళ్ల నొప్పు లు రావడం వాంతులుకావడం లాంటివి జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు ఒక్క ఖాజీపేట మండలంలోనే 25 వాటర్ ప్లాంట్లు ఉన్నాయంటే వారి వ్యాపారం ఎలా ఉందో ఆలోచించుకోవచ్చు చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు ఇప్పటి కైనా వాటి మీద దృష్టి పెట్టి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మోదీ కుట్ర నుంచి రాహుల్ గెలుస్తాడు

### – కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:



భారతదేశ ఔనత్యాన్ని కాపాడాలని, భారతదేశ ప్రజల డబ్బులు దోచుకునే దొంగలు విదేశాలకు పారిపోకుండా ఉండాలని, దేశంలోని సంపద అంతా ఒకరికే కట్టబెట్టడం ప్రమాదమని రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి భయపడి బీజేపీ ప్రభుత్వం ఆయనపై కుట్ర పన్నిందని కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీని వాసరావు అన్నారు. కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కుట్ర నుంచి రాహుల్ గాంధీ విజయవంతంగా బయటపడతారన్నారు. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీపై అనవసరమైన కేసులు పెట్టించి అతనిని ఇబ్బంది పెట్టాలని దేశంలో ప్రతిపక్షం అనేది లేకుండా చేయాలని నరేంద్ర మోదీ కుట్ర పన్నుతున్నారని ఈ కుట్రలేవీ రాహుల్ గాంధీ వద్ద పని చేయవన్నారు. సూరత్ సెషన్స్ కోర్టు బెయిల్ మంజూరు చేసిందని, రెండేళ్ల శిక్ష తీర్పు కూడా స్టేకి ప్రయత్నిస్తున్నామని అది కూడా అనుకూలంగా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని న్యాయ వ్యవస్థ సైతం రాహుల్ విషయంలో న్యాయంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ న్యాయ వ్యవస్థకు తలవంచి స్వయంగా హాజరుకావడం అతని గొప్పతనానికి నిదర్శనమన్నారు. అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు వస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుతో పాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ తిరుమలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ నగర అధ్యక్షుడు హరి పాల్గొన్నారు.

## 3వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జిగా రవికుమార్

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:



3వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జిగా నంద్యాల రవికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు టీడీపీ కడప నగర ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు నియామక పత్రాన్ని రవికుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన టీడీపీ నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివకొండారెడ్డి, కడప నగర ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, టీడీపీ నాయకులు నక్కల శివరాం, ఆమూరి బాలదాసు, బుర్రి రెడ్డయ్య యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి మూడో డివిజన్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉండి టీడీపీ అభివృద్ధి కి పాటుపడతానని తెలిపారు. 3వ డివిజన్ ఉపాధ్యక్షులుగా షేక్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా జయచంద్రారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బత్తల రవీంద్ర, చల్లా సుధాకర్, బత్తల రామయ్య, వల్లెపు హరినాథ్, గండికోట దుర్గాప్రసాద్‌ను నియమించడం జరిగింది.

## 10 పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో ప్రతిభ గల విద్యార్థులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకొని పరీక్షలు నిర్వహించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం కడప, అన్నమయ్య జిల్లాల పదో తరగతి రాష్ట్ర పరిశీలకుడు మోడల్ స్కూలు ఆర్జేడీ వెంకట కృష్ణారెడ్డికి, జిల్లా విద్యాశాఖాధికారులు డీఈవో రాఘవరెడ్డిలకు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్రబాబు మాట్లాడుతూ మొదటి రోజు తెలుగు పరీక్ష రోజు కడప జిల్లాలోని బి.మఠంలో, అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ఘటనలు చోటు చేసుకున్నాయని బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకొని పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని దీని వలన ప్రతిభ గల విద్యార్థులు తీవ్ర అన్యాయానికి గురవుతారని, పలు పరీక్ష కేంద్రాలలో కడప జిల్లాలో బద్వేలు, పులివెందుల, అన్నమయ్య జిల్లాలో మదనపల్లె రైల్వేకోడూరు, పీలేరులో విద్యార్థినిలకు చాలీ చాలని మరుగుదొడ్లు కల్పించాలని తాత్కాలికంగా మరిన్ని మరుగుదొడ్లు కల్పించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్, తేజ, పీడీఎస్‌యూ నగర నాయకులు నరసింహా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అటవీ భూముల కేటాయించుటకై అధికారులు సర్వే

**రాయచోటి, ఏప్రిల్ 04ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలో ఉండేటువంటి గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం గతంలో సాగు చేసుకున్న భూములు గిరిజనులకు కేటాయించాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అన్నమయ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథనాయక్, గిరిజనులతో కలిసి కలెక్టర్కు విన్నవించడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు కదిలిన ప్రభుత్వ యంత్రాంగం మంగళవారం శికారి పాలెంలో ఫారెస్ట్ సబ్ డిఎఫ్వో అనురాగ్ మీనా, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్సలం, వీరబల్లి తహశీల్దార్ తులశమ్మ నేతృత్వంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట సబ్ డిఎఫ్వో అనురాగ్ మాట్లాడుతూ గతంలో సాగు చేసుకుంటున్నటువంటి సంబంధించిన పత్రాలు, ఆధారాలు తీసుకొని సమగ్ర రిపోర్టు రేడి చేసి ప్రభుత్వానికి పంపి తప్పకుండా గిరిజనులకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో సాగు చేసుకుంటున్న భూమియొక్క స్వభావం, గతంలో వేసుకున్న సమాధులు, బోరు పంపులు పరిశీలించారు. అనంతరం గిరిజనుల స్థితిగతులు ఆర్థిక విధానాలపైన ఆరాధించారు. గిరిజనులకు ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని, గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గోపినాథ్ రెడ్డి, రాజంపేట డిఆర్వో పీరయ్య, గిరిజన సంక్షేమ శాఖ సూపర్నెంట్ సురేష్బాబు, లంబాడ సంఘం జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్, శికారి పాలెం గిరిజనులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలి

**పులివెందుల రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**



పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని మున్సిపల్ ఇన్ఛార్జి వైఎస్ మనోహర్రెడ్డి సూచించారు. పులివెందులలోని 33వ వార్డు చిన్న రంగాపురంలో మంగళవారం ఛైర్మన్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డి, అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఎస్సీ, బీసీ కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న డ్రైనేజి పనులను పూర్తి చేయాలని, కాలనీలో ఉన్న పిచ్చిమొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూమిలో సచివాలయ భవన నిర్మాణానికి పరిశీలన చేశారు. నిర్మాణంలో ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలరు శివలక్ష్మి, మున్సిపల్ డీఈ సుభాష్ చంద్రబోస్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్కుమార్, శానిటరీ ఇన్స్పెక్టరు మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

## గోరాన్ చెరువు గ్రామంలో వీధి లైట్లకు మరమ్మతులు

**– సర్పంచ్ దీప్తి, ఉప సర్పంచ్ అంజలి**

**గాలివీడు, ఏప్రిల్ 04ప్రభాతవార్త:**



మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి పల్లె, ప్రతి కాలనీలో ఉన్న వీధి లైట్లకు మంగళవారం సర్పంచ్ దీప్తి, ఉప సర్పంచ్ అంజలి, పంచాయతీ కార్యదర్శి సరోజమ్మ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఎక్కడాగాని వీధి లైట్లు వెలగడం లేదు అనే ఫిర్యాదు రాకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి వీధిలైట్లను పరిశీలించి మరమ్మత్తులు చేయడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో వీధిలైట్లు వెలగని పక్షంలో పంచాయతీ ఆఫీసు నందు తెలియజేసిన ఎడల తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేయడం జరుగుతుందని గ్రామస్తులకు తెలియజేశారు. ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని సర్పంచ్ దీప్తి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్దే సీఎం జగనన్న లక్ష్యం

**పులివెందుల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తాను చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం వరుసగా మూడోవిడత వైఎస్ఆర్ ఆసరా పథకం తీసుకువచ్చారని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి, జడ్పీటీసీ సభ్యుడు కోగటం వెంకట బయపురెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం వేములలోని తిరుమలనాయునిగుట్టపైన వైఎస్ఆర్ ఆసరా (డ్వాక్రా రుణమాఫీ) మహిళలకు మూడోవిడత మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రిగా ధన్యవాదాలు తెలుపుతూ ఇన్ఛార్జి ఏపీఎం జిలాని బాషా ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ గంగాదేవి, జడ్పీటీసీ సభ్యుడు కోగటం బయపురెడ్డి, ఎంపీడీవో విజయరాఘవరెడ్డిలు హాజరై మాట్లాడుతూ మండలంలో 498 ఎస్హెచ్జిలకు రూ.4.11కోట్లు మంజూరైందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు రామాంజనమ్మ, గంగ రాజు, వేమయ్య, నిర్మల, నారాయణరెడ్డి, నాగేళ్ల మహేశ్వరరెడ్డి, చంద్రారెడ్డి, పీరా, పవన్, జ్యోతి, రామలింగయ్య, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వీరపునాయునిపల్లెలో ఆసరా సంబరాలు

**వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**



వీరపునాయునిపల్లె మండలంలో మంగళవారం మూడో విడత ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రారెడ్డికి, యువ నాయకులు నరేన్ రామాంజులరెడ్డికి డ్వాక్రా సంఘాల మహిళలు పూలవర్షంతో స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని 555 స్వయం సహాయ సంఘాలకు గాను రూ.4.11కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## ఒంటిమిట్ట రాములోరి సేవలో వ్యవసాయ అధికారులు

**జమ్మలమడుగు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



ఒంటిమిట్ట రాములోరి సన్నిధిలో నేడు జరిగే కోదండ రామస్వామి కల్యాణ మహోత్సవానికి సంబంధించి 4 మరియు 5వ తేదీ రెండు రోజుల పాటు కల్యాణ మహోత్సవ విధుల్లో పాల్గొననున్నట్లు ముద్దనూరు మండల వ్యవసాయాదికారి మారెడ్డి వెంకట రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశాల మేరకు ఈ రెండు రోజులు రాములోరి కల్యాణ మహోత్సవానికి సంబంధించి ఏకశిలానగరం, ప్రాంగణంలో కల్యాణం జరిగే ప్రదేశంలో భక్తుల కొరకు ఏర్పాటు చేసిన ఎన్జీవో 52వ నెంబరు గ్యాలరీలో పర్యవేక్షణ అధికారిగా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారులు అమర్నాథ్రెడ్డి, శ్రీకాంత్రెడ్డి, శివశంకర్రెడ్డిలు కోదండరామస్వామి వారిని దర్శనం చేసుకొని వర్షాలు సకాలంలో కురవాలని పాడి పంటలు మంచి దిగుబడులు రావాలని కోరుకున్నట్లు తెలిపారు. పలువురు వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## అప్పులో ఆర్థిక సంవత్సరం ప్రారంభం

**వేంపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**



జగన్ పాలనలో అప్పుల్లో ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడం చాలా శోచనీయమని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఆవేదన చెందారు. మంగళవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొదటి పనిదినమైన ఏప్రిల్3న రిజర్వుబ్యాంకు వద్ద రూ.2వేల కోట్లు అప్పు చేయడం దురదృష్టకరం అన్నారు. రిజర్వుబ్యాంకు వద్ద ఆర్థిక సంవత్సరంలో తొలిరోజు అప్పు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడం గమనార్హం అన్నారు. జగన్ పాలనలో ఇప్పటికే రాష్ట్రం అప్పులకుప్ప అయిందన్నారు. జగన్ ప్రభుత్వం ఒకవైపు అలివికాని అప్పులు చేస్తూ వీరబాదుడు బాదుతుండడం గర్హనీయం అన్నారు. ఇప్పటికైనా ఆర్థిక క్రమశిక్షణను పాటించాలని, రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేయవద్దని వైకాపా ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన సూచించారు.

## విద్యాభివృద్ధికి ప్రతిఒక్కరు చేయూతనందించాలి

**– సెహతమంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.40వేలు విలువ చేసే దుస్తులు పంపిణీ**

**వేంపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**



విద్యాభివృద్ధికి ప్రతిఒక్కరు చేయూతనందించాలని వేంపల్లె మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అన్నారు. వేంపల్లెలోని జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మంగళవారం రంజాన్ మాసం సందర్భంగా సెహతమంత్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు రూ.40వేలు విలువ చేసే దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంఘమిత్ర అధ్యక్షుడు సిరాజుద్దీన్, ఫౌండర్ నిజాముద్దీన్ చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు అందించారు. అలాగే కొందరికి ఆర్థిక సాయం అందించారు. ఈ పదో తరగతి పరీక్షల్లో మొదటి, రెండు స్థానాల్లో నిలిచే వారికి రూ.10వేలు ప్రోత్సాహకం అందిస్తామని అతిథులు తెలిపారు. ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఖాజాపర్వీన్ ఇక్కడికి వచ్చిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిత కేంద్రంతో పాటు అన్ని పాఠశాలల్లో చదువుతున్న ముస్లిం దివ్యాంగ చిన్నారులు 45మందికి రంజాన్తోఫా సరుకులు అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. చిన్నారులకు ఎటువంటి సాయమైనా అందించేందుకు డాక్టర్ బాషా, నిజాముద్దీన్, ఖాదర్బాషాలు ముందుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, ఎంఈవో వీరారెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటరు లక్ష్మినరసింహరాజు, ఐఈఆర్టీ యశోద, ఫిజియోథెరిష్టు, ఆనంద పాల్గొన్నారు.

## పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**– మాల్ ప్రాక్టీస్కు పాల్పడితే కఠిన చర్యలు – అబ్జర్వర్ వెంకటకృష్ణారెడ్డి వెల్లడి**

**రాయచోటి టౌన్, ఏప్రిల్ 04ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా, రాయచోటి నియోజకవర్గంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను అత్యంత జాగ్రత్తగా, పడక్బందీగా నిర్వహించాలని జిల్లా అబ్జర్వర్ మార్తాల వెంకటకృష్ణారెడ్డి కోరారు. మంగళవారం పది పరీక్షలకు సంబంధించిన అధికారులు, చీఫ్ సూపరిడ్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో నిర్వహించిన వెబెక్స్ మీటింగ్లో, ఎం ఈవోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను నోమొబైల్ జోన్గా ప్రకటించడం జరిగిందని పరీక్ష విధులలో పాల్గొనే చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో సహా సిబ్బంది అంతా తమ మొబైల్ ఫోన్లను ఇంట్లోనే ఉంచి రావాలని తెలిపరు. పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో ఏదైనా అక్రమాలు జరిగితే చీఫ్ సూపరింటెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్, క స్ట్రోడియన్లు, సంబంధిత ఇన్వి జిలేటర్ బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. నిబంధనలలో నిర్దేశించిన సమయం ప్రకారం ప్రశ్నాపత్రాలను పోలీసుస్టేషన్ నుంచి తీసుకొని భద్రతా సిబ్బందితో పాఠశాలకు చేరుకోవాలన్నారు. ఇన్విజిలేటర్లు 12 గంటల 45 నిమిషాలకు పరీక్ష పూర్తయిన తరువాత జవాబు పత్రాలను వరుస క్రమంలోనే తీసుకున్న తర్వాతనే విద్యార్థులను బయటకు పంపించాలన్నారు. పరీక్ష హాల్లో మాల్ ప్రాక్టీస్కు ప్లాపడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎగ్జామినేషన్ యాక్ట్-25 అమలు

## విశ్వనాథరెడ్డి నివాసంలో పుట్టినరోజు వేడుకలు

**పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 04ప్రభాతవార్త:**



విశ్వనాథరెడ్డి నివాసంలో పుట్టిన రోజు వేడుకలు రంపాడు రోడ్డు నుండి విశ్వనాథరెడ్డి నివాసం వరకు భారీ గజమాలతో కాశినాయన మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు ర్యాలీ మంగళవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి వచ్చిన ప్రతి ఒక్కరికి బోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. కాశినాయన మండల వైఎస్సార్ సిపి మండల కన్వీనర్ నల్లేరు విశ్వనాథరెడ్డి పుట్టినరోజు వేడుకల ను ఘనంగా జరుపుకున్నారు. 2024 ఎన్నికలలో మనమందరం కలిసికట్టుగా కష్టపడి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. జై జగన్, విశ్వనాథరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు

## పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలి

**– తహసీల్దార్**

**ఒబులవారిపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



మండలంలో ఇటీవల అనివార్య కారణాల వల్ల రైతులకు సంబంధించిన భూ సమస్యలు ఆన్లైన్ మ్యుటేషన్, భూమి కొలతలు, అసైన్మెంట్ కమిటీ సంబంధించిన నమూనాలు, తదితర సమస్యలను ఎప్పటికప్పుడు ఆర్ఐలు, వీఆర్వోలు నివేదికలు తయారు చేసి వాటి సమస్యల పరిష్కారానికి పూర్తి వివరాలు అందించాలని తహసీల్దార్ పీర్మున్నీ తెలిపారు. మంగళవారం ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వోలతో సమావేశమై ఎన్హెచ్ భూముల వివరాలు, రీ సర్వేలకు సంబంధించిన మండల స్థాయి రిపోర్టులు త్వరగా పూర్తి చేసి ఇవ్వాలన్నారు. ఎక్కడా రైతులకు చెందిన వినతులు పోగొట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత ఆరు నెలల నుంచి అర్జీలు ఇస్తున్న వాటి పురోగతిపై విమర్శలు లేకపోలేదని అందువల్ల రైతుల నుంచి సమస్యల రూపంలో వచ్చిన వినతులను తమ వద్ద ఉంచుకొని వాటికి చెందిన రిపోర్టులు త్వరగా ఇవ్వాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## ఖాళీ కుర్చీలతో దర్శనం ఇచ్చిన పోరుమామిళ్ళ 1వ సచివాలయం

**పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 04ప్రభాతవార్త:**



మంగళవారం 11.40 గంటలకు కూడా పోరుమామిళ్ళ 1వ సచివాలయంలో ఏ ఒక్క అధికారి కూడా రాలేదు. సచివాలయ సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయానికి ఉదయం 10 గంటల నుండి ప్రజలు పడికాపులు కాస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

## వేలం ద్వారా రూ.38.05లక్షల ఆదాయం

**పులివెందుల రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**

పులివెందుల పురపాలిక పరిధిలోని దినసరి, వారాంతపు మార్కెట్ వేలం ద్వారా పురపాలికకు రూ.38.05లక్షల ఆదాయం చేకూరింది. పురపాలిక కార్యాలయంలో నిర్వహించిన వేలంపాటల్లో వారాంతపు, దినసరి మార్కెట్ రూ.38.05లక్షలకు చెండ్రాయుడు అనే వ్యక్తి వేలంలో దక్కించుకున్నారు. మున్సిపల్ ఇన్ఛార్జి వైఎస్ మనోహర్రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## మహిళల అభివృద్దే ముఖ్యమంత్రి ధ్యేయం

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :**



మహిళా అభివృద్ధి, సాధికారతే ముఖ్యమంత్రి ధ్యేయం అని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. మంగళవారం మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, మెప్మా అధికారి అయ్యావారయ్య ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద వైఎస్సార్ ఆసరా పురపాలక సంఘంలోని 1045 స్వయం సహాయక సంఘాలకు మూడవ విడత వైఎస్సార్ ఆసరా ద్వారా 8,93,33,581 రూపాయలు చెక్కును ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుద, మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ తో పాటు పలువురు నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్క చెల్లెమ్మలకు, ప్రజలకు ఇచ్చిన హామీలలో ఎక్కడ కూడా వెనుకడుగు వేయకుండా సకాలంలో ప్రతి సంక్షేమ పథకం ప్రజల ముంగిటకే తీసుకురావడం హర్షణీయమన్నారు. అనంతరం అడా ఛైర్మెన్ గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి, సగర కార్పోరేషన్ ఛైర్మెన్ రమణమ్మ, స్టేట్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సాయి కృష్ణ, మార్కెట్ యార్డు ఛైర్మెన్ పుత్తా లక్ష్మీదేవి మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు రాజకీయంగానే కాకుండా అనేక రంగాలలో 50 శాతం పైగా ప్రాధాన్యత ఇస్తూ నేడు ఎమ్మెల్యేగా, ఎంపీలుగా, మంత్రులుగా నామినేటెడ్ పదవులలో అనేక మంది మహిళలకు సముచిత స్థానం కల్పించిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీనే అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, పోలిరెడ్డి, సింగసాని శివయ్య, బంగారు శీనయ్య, బిజ్జం రమణ, అనిల్ కుమార్ రాజు, ఆవుల శ్రీనివాసులు, పుత్తా శ్రీరాములు, బోడపాడు రామసుబ్బారెడ్డి, దుద్దుకూరు సత్యనారాయణ, సరిటాల మౌలాలి, వెంకటేశ్వర్లు, మున్సిపల్ మేనేజర్ ముని కుమార్, ఏఈలు, డిఈలు, గానుగపెంట రమేష్ బాబు, కౌన్సిలర్లు పూనిపర్తి ఉమా, బిజ్జం రాజేశ్వరి, గానుగపెంట సమత, ఆవుల శివ కుమారి, బండి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆశయానికి తూట్లు పొడుస్తారా?

**వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి**

**రైల్వేకోడూరు టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలో పనిచేస్తున్న సచివాలయ గ్రామ కార్యదర్శులు ముఖ్యమంత్రి ఆశయానికి తూట్లు పొడుస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇదే విధానం కొనసాగితే జీతాలు కట్చేసేందుకు కూడా వెనకడుగు వేయమని రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరం నందు మండలంలోని సచివాలయ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో చక్కటి సదుద్దేశ్యంతో గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణాల్లోకి రాకుండా వారికి కేటాయించిన గ్రామ సచివాలయంలోనే విధులు నిర్వహించి ఫిర్యాదిదారుల విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తే మీరు నిత్యం కార్యాలయాలకు వెళ్లకుండా డ్యూటీలకు దుమ్మా కొడుతూ సొంత పనుల కోసం ఆరాటపడుతున్నారే తప్ప ఎటువంటి కార్యాలయ విధులను పట్టించుకోవడంలేదన్నారు. ముఖ్యంగా కోడూరు, ఓబనపల్లె, మాధవరంపోడు, రాఘవ రాజపురం, శెట్టిగుంట, వివికంద్రిక తదితర సచివాలయాల్లో తనిఖీలు చేస్తే ఒకరు లేదా ఇద్దరు మాత్రమే విధుల్లో ఉన్నారని మిగతా సిబ్బంది విధుల్లో లేకుండా పోతున్నారని ఆయన ఒకింత ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎంపిడిఒ నాగార్జున మాట్లాడుతూ అనంతరాజుపేట-1, 2, శెట్టిగుంట, వివికంద్రిక, కోడూరు సచివాలయాల్లో పూర్తిస్థాయిలో విధులను సక్రమంగా నిర్వర్తించడంలేదని, ఎన్నో ఫిర్యాదులు వాట్సాప్లో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డికి, ఇన్ఛార్జి ఎంపిడిఒ నాగార్జునకు వచ్చాయని ఇదే విధానాన్ని కొనసాగిస్తే 2 రోజుల్లో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో సిబ్బందిని ప్రక్షాళన చేస్తామన్నారు. దీనిపై సంబంధిత జిల్లా కలెక్టర్కు కూడా నివేదికలను అందజేస్తామని ఎంపిడిఒ నాగార్జున అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ రామయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహప్రతిష్ఠ పనులను పరిశీలించిన ఎస్ఎస్డి జిల్లా అధ్యక్షుడు

**నందలూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



నందలూరు మండల పరిధిలోని బస్టాండ్ కూడలి నందు సమతాసైనికదళ్ ఆధ్వర్యంలో రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి, ఎంపిపి మేడా విజయభాస్కర్రెడ్డిల సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ స్థలాన్ని సమతాసైనికదళ్ ఉమ్మడి కడపజిల్లా అధ్యక్షుడు చౌడవరం సుబ్బనరసయ్య, మండల అధ్యక్షులు చల్లా సురేంద్రలతో మండల అధ్యక్షులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి అంబేద్కర్ విగ్రహప్రతిష్ఠకు తనవంతు కృషి చేస్తూ ఉండడం ఎంతో హర్షణీయమని అన్నారు. నందలూరు మండలంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పండుగలా జరగాలని, ప్రతిఒక్కరి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగాన్ని రచించిన అతిగొప్ప వ్యక్తి అని సుబ్బనరసయ్య కొనియాడారు.



అమెరికా నాసావారి ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2023 కాంపిటిటివ్ టెస్ట్లో శ్రీచైతన్య కాలేజి వరుసగా 10వ సంవత్సరం వరల్డ్ చాంపియన్గా నిలిచిన దృశ్యం

## ప్రమాదవశాత్తు భవనం నుండి కిందపడి మృతిచెందిన బాలిక

**నందలూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



ఆళ్లగడ్డ హరికెల తాండాకు చెందిన రమేష్నాయక్, చక్రిబాయ్ల కుమార్తె నందలూరు మండలంలోని కడప – రేణిగుంట హైవే రహదారిపై నిర్మాణంలో ఉన్న భవనం పై నుండి పనిచేస్తున్న మూకే పద్మావతిబాయ్(18) అనేబాలిక కాలు జారి కిందపడడంతో ఆమెను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని అక్కడికి చేరే సమయానికి అధికరక్తం పోవడంతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారని నందలూరు మండలం ఎస్ఐ శంకర్నాయక్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.
















